# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 27.02.2025 | 24 క్యారెట్లు 87,887.00 | కిలో వెండి 1,07,658.00 | 32 ℃ | సంపుటి:3 సంచిక:128

www.vishalabharati.com


# వేములవాడలో శివరాత్రి సందడి

- భారీగా తరలివచ్చిన భక్తజనం..
- స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన బండి
- రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్



వేములవాడ, విశాలభారతి:

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు


..మిగతా 2 లో

# ఆగమాగం.. జగన్నాథం..!

## కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేల్లో నిర్వేదం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితి ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. అధికారంలో ఉన్నామన్న మాటే కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు ఏమాత్రం సంతోషంగా లేరన్న వార్తలు వినిపిస్తున్నాయి. పనుల్లేవు.. పైసల్లేవు.. పథకాలు అమలు సక్కగా లేదు.. ఇవేవీ లేకుండా ఇక రాజకీయం చేసెదెట్లా అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఓ వైపు రాష్ట్ర ఆదాయం రోజురోజుకూ పడిపోతుండగా.. మరోవైపు పథకాల అమలు ఎలా అన్న సందిగ్ధం నేతల్లో వ్యక్తమవుతోంది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో చాలా వరకు ఇప్పటికీ అమలుకు, ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ప్రజల్లోకి వెళ్లామంటే.. ఎక్కడ నిలదీస్తారోనని నేతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు పథకాల అమలు ఎక్కడ అంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. పథకాల అమలు సరిగ్గా లేకపోవడంతో గ్రామాల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత రోజురోజుకూ పెరుగుతుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. మున్ముందు పరిస్థితి ఇలాగే ఉంటే స్థానిక ఎన్నికల్లో నెగ్గుకు రావడమూ కష్టమేనని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. సర్పంచ్ ఎన్నికలు ఎదుర్కోవడం ఎలా అన్న చర్చ జరుగుతోంది.

- సర్కారు ఆదాయం నిల్.. పథకాల అమలుపై సందిగ్ధత..?
- ఏడాది గడిచినా ప్రారంభం కాని పలు పథకాలు
- కొన్నాళ్లుగా పడిపోయిన రాష్ట్ర ఆదాయం
- గత ఏడాదితో పోల్చితే భారీగా తగ్గుదల
- బడ్జెట్ లక్ష్యం 2.90 లక్షల కోట్లు..
- 10 నెలల్లో వచ్చిన ఆదాయం 1.82 లక్షల కోట్లు
- ఆర్థిక లోటు అధిగమించేందుకు సర్కారు సతమతం
- జనవరి నెలాఖరుకే రూ.26వేల కోట్ల లోటు ఉన్నట్లు కాగ్‌లెక్కలు
- ప్రజల్లోకి వెళ్లేందుకు భయపడుతున్న ఎమ్మెల్యేలు
- ఇలాగైతే స్థానిక ఎన్నికల్లో కష్టమేనని నేతల ఆవేదన



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

వచ్చే నెలలో రాష్ట్ర బడ్జెట్ (202526) ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో భారీగా నిధులు కేటాయించాలని అన్ని ప్రభుత్వశాఖలు ఆర్థికశాఖకు ప్రతిపాదనలు ఇస్తున్నాయి. కాగా ప్రస్తుత ఏడాది (2024 25) బడ్జెట్ అంచనాల్లో ఇప్పటికే పూర్తయిన 10 నెలల్లో వచ్చిన ఆదాయం నిరాశాజనకంగా ఉంది. పన్నులు, కేంద్ర గ్రాంట్లు, కొత్తగా సేకరించే రుణాలతో కలిపి మొత్తం ఆదాయం రూ.2,90,944 కోట్లు ఉండొచ్చని ప్రస్తుత ఏడాది బడ్జెట్‌లో అంచనా వేయగా.. ఏప్రిల్ నుంచి జనవరి వరకూ 10 నెలల్లో రూ.1,82,437 కోట్లు మాత్రమే సమకూరింది. మిగిలిన రెండు నెలల్లో రూ.1.08 లక్షల కోట్లు వస్తేనే బడ్జెట్ అంచనాలు నెరవేరుతాయి. కానీ అంతమేర రాకపోవచ్చని తాజా ఆర్థిక పరిస్థితులు వివరిస్తున్నాయి. గత 10 నెలల్లో అప్పులతో కలిపి నెలకు సగటున రూ.18 వేల కోట్ల వరకూ ఆదాయం వచ్చింది. మిగిలిన రెండు నెలల్లో నెలకు రూ.20 వేల కోట్లు చొప్పున రావచ్చని

..మిగతా 2 లో



# మూసీ నది ప్రక్షాళనకు సహకరించండి

## మోడీతో రేవంత్ భేటీ

రాష్ట్రానికి అన్ని రకాలుగా సాయం అందించాలని విజ్ఞప్తి

- వివిధ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరిన ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ ,విశాలభారతి:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ ముగిసింది. ఈ సమావేశం గంటకుపైగా జరిగింది. రాష్ట్రానికి అన్ని రకాలుగా సాయం అందించాలని ప్రధానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర బడ్జెట్లోనూ రాష్ట్రానికి కేటాయింపులు లేవని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని పీఎంను ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. మూసీ నది ప్రక్షాళనకు కేంద్రం సహకరించాలని, రాష్ట్రంలోని చెరువుల పునరుద్ధరణకు ఆర్థికసాయం చేయాలని ప్రధానిని సీఎం కోరారు. సెమీ కండక్టర్లకు

..మిగతా 2 లో



# కేఆర్ఎంబీ భేటీకి ఏపీ డుమ్మా

- రాహుల్ బొజ్జా ఆగ్రహం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

కేఆర్ఎంబీ భేటీకి ఏపీ గైర్హాజరు కావడంపై తెలంగాణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేఆర్ఎంబీపై ఏపీకి కనీస గౌరవం లేదా అంటూ ప్రశ్నించింది. 23 టీఎంసీలకు గత భేటీలో ఏపీ ఒప్పుకొని ఇప్పుడు సమావేశానికి రాకపోవడంలో ఆంతర్యం ఏంటని నిలదీశారు. కృష్ణా నదీ యాజమాన్యం

..మిగతా 2 లో

# నేడు ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం

- మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు
- 15 జిల్లాలలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు, కరీంనగర్లో 103
- కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ
- 15 జిల్లాల బ్యాలెట్ బాక్స్ లో స్వీకరణకు సర్వం సిద్ధం
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఈనెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులకు సిబ్బందికి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టం, సీలింగ్ పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరిచూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు

..మిగతా 2 లో

# పోసాని కృష్ణ మురళి అరెస్ట్

- రెండు రోజుల కిత్రం అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ ఆయనపై కేసు నమోదు
- హైదరాబాద్‌లోని అయన నివాసంలో అరెస్టు
- రాజంపేట కోర్టులో హాజరుపరిచే అవకాశం



# ఉపాధి కూలీలకు శుభవార్త

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల
- ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ నిధులు

హైదరాబాద్ ,విశాలభారతి:

ఉపాధి కూలీలకు శుభవార్త. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు రిలీజ్ అయ్యాయి. వ్యవసాయ కూలిపని మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్న భూమి లేని కుటుంబాలకు ఈ



పథకం వర్తిస్తుందన్న విషయం తెలిసిందే. వ్యవసాయ పట్టా భూమి ఉన్న రైతుల కుటుంబాలకు ఈ పథకం

..మిగతా 2 లో



..మిగతా 2 లో

# రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ వెల్లడి
- సొరంగంలో సుమారు 7 నుంచి 9 మీటర్ల ఎత్తున మట్టి

## ఉపాధి కూలీలకు శుభవార్త

**తరువాయి భాగం:** వర్తించదు. కుటుంబంలో ఎవరికి వ్యవసాయ భూమి ఉన్నా.. ఈ పథకానికి అనర్హులు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఒక్కో వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా (ఒక్కో విడతకి రూ.6 వేలు) సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందుతుంది. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రారంభం అయింది. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి.. కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. అయితే ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని మంత్రి సీతక్క ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. దీంతో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు నిధులు విడుదలయ్యాయి. ఈ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్దిదారులకు నిధులను ప్రభుత్వం చెల్లించింది. 66,640 మంది కూలీల ఖాతాల్లో అద్భుతం 39.74 కోట్లు జమయ్యాయి.

GENERAL NEWS



# రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి

- **ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై మంత్రి ఉత్తమ్ వెల్లడి**
- **సొరంగంలో సుమారు 7 నుంచి 9 మీటర్ల ఎత్తున మట్టి**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్రెడ్డి, ఎమ్మెల్యేలు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్నారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సొరంగంలో సుమారు 7 నుంచి 9 మీటర్ల ఎత్తున మట్టి పేరుకుపోయింది. ప్రధాన అడ్డంకిగా ఉన్న చివరి మీటర్లలో నీరు ప్రవహిస్తోంది. పూడుకున్న మట్టి తీస్తే తప్ప టీబీఎం ముందు భాగానికి వెళ్లలేని పరిస్థితి ఉంది. ఎస్ఎల్బీసీ సొరంగంలో ఇరుక్కున్న 8 మందిని కాపాడేందుకు రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటున్నామని చెప్పారు.

# పోసాని కృష్ణ మురళి అరెస్ట్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**

సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్లోని రాయదుర్గం మైహోమ్ భుజాలోని నివాసంలో ఆయణ్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు రాయదుర్గం పోలీసులకు వారు సమాచారం ఇచ్చారు. రెండ్రోజుల క్రితం పోసానిపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్స్టేషన్లో ఆయనపై కేసు నమోదైంది. సినీ పరిశ్రమపై పోసాని విమర్శలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతో పోసాని కృష్ణ మురళిపై 196, 353(2), 111 రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసు అధికారులతో పోసాని వాగ్వాదానికి దిగారు. తనదైన శైలిలో వ్యవహరిస్తూ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడంతో ఆయనను అతి కష్టం మీద అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయానికి ఓబులవారిపల్లెకు తీసుకురానున్నారు. అనంతరం రాజంపేట కోర్టులో ఆయణ్ని హాజరుపరిచే అవకాశం ఉంది.

# ఆగమాగం.. జగన్నాథం..!



**తరువాయి భాగం**

ఆర్థికశాఖ వర్గాల అంచనా. ఈ మేరకు బడ్జెట్ ఆదాయ అంచనాల కన్నా రూ.68 వేల కోట్ల వరకూ లోటు ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొన్ని రంగాల్లో వ్యయంలో కూడా కోతపడే సూచనలున్నాయి. పన్నులపై ఆదాయం రూ.1,64,397 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేయగా అంతమేర రాలేదు. మరోవైపు పన్నేతర ఆదాయం, కేంద్ర గ్రాంట్లలో సైతం భారీగా కోత పడటంతో రాష్ట్ర ఆర్థిక ద్రవ్యలోటు రూ.58,586 కోట్లను దాటేసింది. దీనిని పూడ్చేందుకే అంచనాలకు మించి కొత్త రుణాలు సేకరించాల్సి వచ్చినట్లు ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి.

**ఆర్థిక లోటు అధిగమించేదెలా..?**

ఆర్థికలోటును అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సతమతమవుతోంది. అప్పులు పెరిగి ఆదాయం తగ్గడంతో పథకాలకు నిధులు సమకూర్చేందుకు అష్టకష్టాలు పడుతోంది. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి నికర ఆర్థిక లోటు ఏకంగా 8,758 శాతానికి చేరింది. అంటే రాష్ట్ర ఖజానాకు వస్తున్న రెవెన్యూ ఆదాయానికి, ఖజానా నుంచి పెడుతున్న రెవెన్యూ ఖర్చుకు మధ్య ఆ మేరకు తేడా ఉంది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక ఈ విషయం వెల్లడించింది. 2025 జనవరి మాసాంతానికి గాను వార్షిక బడ్జెట్ స్థితిగతులపై కాగ్ ఇచ్చిన ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో నికర ఆర్థిక లోటు రూ.26,050 కోట్లకు చేరింది. జనవరి నెలాఖరుకు రెవెన్యూ ఆదాయం రూ.1,23,815.60 కోట్లు ఉండగా, రెవెన్యూ ఖర్చు రూ.1,49,866.10 కోట్లుగా నమోదైంది. ఆదాయం కంటే ఖర్చు రూ.26 వేల కోట్లకు పైగా ఉందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వాస్తవానికి 2024 25 వార్షిక బడ్జెట్‌లో రూ.297.42 కోట్ల మేర నికర ఆర్థిక మిగులు ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఈ అంచనాలను తలకిందులు చేస్తూ ఏకంగా 8,758 శాతం మేరకు నికర లోటు చేరుకోవడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఈ మేరకు నికర ఆర్థిక లోటు ఎప్పుడూ లేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఆర్థిక తలపోటు లాంటి పరిస్థితి అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ అంచనాలకు, రాబడులకు పొంతన లేకుండా పోవడంతో ఏం చేయాలో అర్థం కాక ఆర్థిక శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

**పథకాల అమల్లో కోతలు**

ప్రభుత్వ పథకాల అమలులో వైఫల్యంతో తాము గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఏ పథకాన్ని ప్రభుత్వం సక్కగా అమలు చేసిందని వారు ప్రశ్నిస్తున్నారు. ఒక్క పథకాన్ని కూడా కోతలు లేకుండా అమలు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రుణమాఫీలో కోతలు పెట్టి సగమే అమలు చేశారు, రేషన్‌కార్డులకు దరఖాస్తులు తీసుకున్నారు తప్ప వాటికి అతీగతీ లేదు, ఇందిరమ్మ ఇండ్లపై నాలుగు సార్లు ప్రకటన చేసి ఇంకా ప్రారంభించలేదు, రైతుభరోసా పంపిణీ జరుగలేదు.. ఇలా ఏ పథకం చూసినా అరకొరగా అమలవుతున్నదని అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. మరోవైపు మహిళలకు రూ.2,500 పథకం ఇంతవరకు ప్రారంభానికే నోచుకోలేదు. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 10వ తరగతి పాసయితే రూ.10,000, ఇంటర్ పాసయితే రూ.15,000, గ్రాడ్యుయేషన్ పూర్తిచేస్తే రూ.25,000 పీజీ పూర్తి చేస్తే రూ .లక్ష, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తిచేస్తే రూ.5 లక్షలు అందిస్తామన్న హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. దీంతో ప్రభుత్వం తీరుపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, ఈ పరిస్థితుల్లో గ్రామాల్లోకి వెళ్లలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఊర్లలోకి వెళ్లి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు ఎలా ఆడగాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గడ్డు పరిస్థితేనా?**

ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆరు గ్యారంటీల్లో అన్నీ అమలు జరగడం లేదు. అయినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని రేవంత్ రెడ్డి ధీమాగా ఉన్నాడు. కానీ ఎమ్మెల్యేల్లో 28 మంది పనితీరు బాగాలేదని రేవంత్ రెడ్డికి రిపోర్టులు అందాయి. ఐదుగురు మంత్రుల పనితీరు కూడా బాగాలేదట. ఎమ్మెల్యేల్లో నలభై శాతం మంది నియోజకవర్గాలను పట్టించుకోవడంలేదు. చాలామంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు దూరమయ్యారట. మరి ఇలాంటి ఎమ్మెల్యేలతో, మంత్రులతో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడం కష్టమేనని అంటున్నారు. మరోవైపు గులాబీ పార్టీ నాయకులు ముఖ్యంగా కేటీఆర్, హరీష్ రావు, కవిత ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను పెంచుతున్నారు. పథకాల అమలుపై నిలదీస్తున్నారు. దబాయించి అడుగుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బకొట్టాలని గులాబీ పార్టీ ఎదురు చూస్తుండగా, ఈ ఎన్నికల్లో అంతో ఇంతో విజయం సాధించి వచ్చే ఎన్నికల నాటికి విజయానికి పునాదులు వేసుకోవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో పరిస్థితులు ఇలాగే ఉంటే స్థానిక ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదని కాంగ్రెస్ నేతల్లో చర్చ జరుగుతోంది.



# నేడు ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం

**తరువాయి భాగం**

అంశాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని తెలిపారు. అన్ని జిల్లాలలో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని వివరించారు. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

**కరీంనగర్ జిల్లాలో..**

కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు. మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరుగుతుందని, ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. హుజరాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో ఉన్నారని తెలిపారు. జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసేందుకు ఓటరు గుర్తింపు కార్డుతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్‌కు తరలిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత తో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాల నిఘా తో పాటు కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

**ప్రత్యేక సెలవు..**

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద జిల్లా కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్, ఇతర జిల్లా అధికారులు ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

# వేములవాడలో శివరాత్రి సందడి

**తరువాయి భాగం**

పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ

దర్శనం కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం



చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# మూసీ నది ప్రక్షాళనకు కేంద్రం సహకరించండి

**తరువాయి భాగం**

సంబంధించిన ప్రాజెక్టులను తెలంగాణకు.. ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి ఐదు ప్రధానాంశాలపై విజ్ఞప్తి చేశారు. అందులో మొదటగా మెట్రో విస్తరణకు రూ.22 వేల కోట్లు కేటాయించాలని కోరారు. రిజినల్ రింగ్ రోడ్డు కమ్ రైలు, మచిలీపట్నానికి అనుసంధానం చేస్తూ డ్రైపోర్టు నిర్మాణం, అదనంగా మరో 29 మంది ఐపీఎస్ పోస్టులు వేయాలని, రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టులపై విజ్ఞప్తి చేశారు. సెమీ కండక్టర్లకు సంబంధించిన ప్రాజెక్టులను తెలంగాణకు కేటాయించాలని, మూసీ పునరుజ్జీవనకు రూ .20వేల కోట్లు ఇవ్వాలని ప్రధానిని కోరారు. మరోవైపు ఆరు పెండింగ్ అంశాలపై రేవంత్ రెడ్డికి ప్రధాని మోదీ నోట్ ఇచ్చారు. 2016 17, 1718 సంవత్సరం ఆవాస్ యోజన, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 3 ప్రాజెక్టులు అమలు, దేవాదుల, బీమా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు సంబంధించిన వ్యవహారంపై నోట్ ఇచ్చారు. బీబీ నగర్ ఎయిమ్స్, శంషాబాద్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి, రెండు రైల్వే ప్రాజెక్టులపై మాట్లాడారు.

**బండి సంజయ్, కిషన్ రెడ్డిలదే బాధ్యత**

ఐదు విజ్ఞప్తులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 కీలక ప్రతిపాదనలు ప్రధాని ముందు ఉంచినట్లు తెలిపారు. వీటిని ఆమోదం తీసుకురావాల్సిన బాధ్యత కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌పై ఉందన్నారు. కేబినెట్ లో ఆమోదింపజేయాల్సిన కిషన్‌రెడ్డిదే అన్నారు. మెట్రో విస్తరణ ప్రాజెక్టు కేంద్రకేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ఆరోపించారు. ఇవీ తెలంగాణకు లైఫ్ లైన్ ప్రాజెక్టులని తెలిపారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటనను పీఎంకు సీఎం వివరించారు. పలు ప్రాజెక్టులకు కేంద్ర సాయాన్ని ముఖ్యమంత్రి కోరారు. విభజన చట్టంలోని పెండింగ్ సమస్యలను ప్రధానికి సీఎం రేవంత్ వివరించారు. ప్రధానితో భేటీ ముగియడంతో పలువురు కేంద్రమంత్రులను కూడా సీఎం రేవంత్ కలిసే అవకాశం ఉంది.

# కేఆర్ఎంబీ భేటీకి ఏపీ డుమ్మా

**తరువాయి భాగం**

బోర్డు చైర్మన్ అతుల్ జైన్ ఆధ్వర్యంలో బుధవారం జలసౌధలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీకి తెలంగాణ నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ (జనరల్) అనిల్ కుమార్ హాజరయ్యారు. అయితే.. ఈ సమావేశానికి రావాల్సిన ఏపీ అధికారులు హాజరుకాలేదు. దీంతో గురువారం మరోమారు భేటీ అయ్యేందుకు కేఆర్ఎంబీ చైర్మన్ నిర్ణయించారు. అయితే.. నేటి సమావేశానికి సైతం ఏపీ అధికారులు హాజరు అవుతారా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు.. ఏపీ గైర్హాజరు కావడంపై రాహుల్ బొజ్జా స్పందిస్తూ.. ఏపీ అధికారులు కావాలనే సమావేశానికి రాలేదని ఫైర్ అయ్యారు.

**గురువారం మరోసారి భేటీ**

నీటి పారుదల శాఖ నల్లగొండ సీఈ, ఏపీ జల వనరుల శాఖ ఒంగోలు సీఈలు.. శ్రీశైలం, సాగర్ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల అధికారులు చర్చించుకోవాలని చైర్మన్ సూచించారు. ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించి ఏదో ఒక నిర్ణయానికి రావాలని ఆదేశించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
27.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## శివాలయంలో ఘనంగా పూజలు

దేవరుప్పల, విశాలభారతి:
సింగరాజుపల్లి పల్లి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర శివాలయంలో ఉదయం తెల్లవారుజామునుంచే శివ నామస్మరణతో మారు మ్రోగుతున్న, ఆలయం ఉదయం ఐదు గంటల నుండి రేపు ఉదయం 6 గంటల వరకు అంగరంగ వైభవంగా జరిగే జాతరకు విచ్చేసి స్వామి వారి దర్శనానికి భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామిని కొలిచారు. ఆలయ పూజారి పెండం ప్రసాద్ ప్రత్యేక పూజలు అభిషేకాలు, నిర్వహించి, మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల నుండి ఈ ఆలయ భక్తులకు కోరిన కోరికలను నెరవేరుస్తూ భక్తిశ్రద్ధలతో పరమ భక్తిని ఇస్తున్న ఈ శివుడు చాలామంది భక్తులు ఆదరిస్తున్నారు, అని అన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని భక్తులంతా దర్శించుకుని కోరికలతో సంతృప్తి కరంగా భక్తిని నిలవేర్చుకున్నారు.



## శ్రీ భక్త మార్కండేయ స్వామిని దర్శించుకున్న
# బీసీ సంఘం నాయకులు తెల్ల హరి కృష్ణ

కూకట్ పల్లి,విశాలభారతి:
కూకట్పల్లి దీనబంధు కాలనీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం,బీసీ జర్నలిస్ట్ ఫోరం సంఘం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ అనంతరం తెల్ల హరికృష్ణను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించి శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ప్రజలందరూ చల్లగా సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



# మహా శివరాత్రి వేడుకల్లో పలు శివాలయాలను దర్శించుకున్న బండి రమేష్

కూకట్ పల్లి,విశాలభారతి:
మహా శివరాత్రి పండుగ పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి, మూసాపేట్, భరత్ నగర్, IDL చెరువు రోడ్ లోని పాప గుడి, హోసింగ్ బోర్డ్ రోడ్ నెం.3,6 లోని పలు శివాలయాలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆయన శివలింగానికి పాలు తేనె నీరు వంటి పవిత్రమైన నైవేద్యాలతో రుద్ర అభిషేకం చేసారు.ఈ ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ నాడు భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటించి పండ్లు పాలు నీరు మాత్రమే తీసుకొని శివ నామస్మరణంతో రాత్రంతా మేల్కొని జాగరణ తో భజనలలో పాల్గొంటారని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తూము వేణు,పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సబ్సిడీ భాస్కర్, తూము కొండల్, ఎండీ నయీమ్, మైసయ్య,వెంకటేష్ యాదవ్, అశోక్, మేకల రమేష్, శివ చౌదరి, రమణ, శ్రీహరి పటేల్, శశిపాల్ సింగ్, నరేష్ , మైసయ్య యాదవ్, సంధ్య ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

పాలకీడు, విశాలభారతి:
బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజు 286 జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 28వ తేదీ 2025 న నియోజకవర్గం కేంద్రం హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నందున, పాలక వీడు మండల గిరిజన ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని మండల మాజీ ఎంపీపీ భూక్య గోపాల్,నాయక్ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ తులసి రామ్ నాయక్, వైస్ చైర్మన్ సైదులు నాయక్ లతో కలిసి వారు మాట్లాడుతూ పాలకీడు మండలంలో పార్టీ లకు అతితంగా,గిరిజన మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు ,లాయర్లు,డాక్టర్లు,గిరిజన మేధావులు,కార్మికులు,కర్షకులు,విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు బానోత్ సైదా నాయక్,కెలావత్ మధు నాయక్,ధరావత్ నవీన్ నాయక్, సందీప్ నాయక్,పాండు నాయక్, బానోతు భాస్కర్, వీటి నాయక్, శ్రీను నాయక్, నాగేశ్వ రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి

- మహా శివరాత్రి పురస్కరించుకొని పాలాభిషేకం
- బి ఆర్ ఎస్ రాష్ట నాయకులు
- దండెం రాంరెడ్డి



పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:
శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకొని, శివలింగానికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గం ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో ఆనందంగా ఉండాలని, పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు, ఇట్టి కార్యక్రమంలో ఆలయ పండితులు శరత్ , పండుగుల రాము, యంజాల రాంబాబు, నరేష్ ముదిరాజ్, పండుగుల సత్యనారాయణ, జాటోత్ సాయి, తంగడిపల్లి అక్షయ్ రెడ్డి, జాటోత్ రవి, జాటోత్ కుమార్, దేవసోత్ ధనుష్, బుర్ర మనీష్ గౌడ్, బిళ్లపాటి ఉపేందర్ రెడ్డి, శ్రీనాథ్ నాయక్ పాల్గొన్నారు.





# పరమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్
- జహీరాబాద్ కేతకీ సంగమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం మధు దంపతులు

పటాన్ చెరు(జహీరాబాద్)విశాలభారతి
సృష్టిలో ప్రతి అణువు పరమ శివుడే అని పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢవిల్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝురాసంఘం శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో నిర్వహించిన పూజల్లో ఆయన సతీసమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమృత పుష్కరణలో జల లింగానికి పూజలు నిర్వహించి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర గర్భాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నీలం కు ఘన స్వాగతం పలికారు, పూజారులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆ పరమ శివుడు ఆశిస్సులతో ప్రజలంతా బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, ఆలయ ఈవో రుద్రయ్య స్వామి, సృజన్ పాటిల్,శేఖర్ పాటిల్, నవాజ్ రెడ్డి,గోపాల్,శ్రీకాంత్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, బంటు శేఖర్, శివ,ఉత్సవా నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**సృష్టి లయకారుడు శంకరుడు..**
**- నీలం మధు ముదిరాజ్..**
**సంగారెడ్డి ఫసల్వాదిలో కోటి రుద్రాక్ష లింగార్చనలో నీలం మధు దంపతులు**

ఆ సృష్టి లయకారుడు శంకరుడు అని, ఆయన దీవెనలతో ప్రతిఒక్కరు ఆయురారోగ్యాలతో జీవించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటేస్టేడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకుని సంగారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఫసల్వాది గ్రామంలో బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి రుద్రాక్షలింగార్చన కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా కోటి రుద్రాక్ష లింగార్చన కార్యక్రమాన్ని చేపట్టి భక్తులలో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా కృషి చేస్తున్న మహేశ్వర సిద్ధాంతి గారి సేవలను కొనియాడారు. అర్ధనారీశ్వరుడు, పరమ శివుడిని కొలిస్తే సకల సమస్యలు పరిష్కరమవుతాయన్నారు. మహాశివరాత్రి పవిత్రమైన పండుగ అని, శివ పార్వతులు వివాహం జరిగిన రోజు అన్నారు. శివరాత్రి సందర్భంగా శివ ఆరాధన చేస్తూ శివ పార్వతుల కల్యాణంలో పాల్గొంటే అన్ని పాపాలకు ప్రాయశ్చిత్తం లభించి కోటి జన్మల పుణ్యం దక్కుతుందని ప్రజలు విశ్వసిస్తారని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉత్సవా నిర్వాహకులు, భక్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా సీపీఐ శతజయంతి ఉత్సవాలు

- తుర్కయంజాల్‌లో ఈనెల 28న భారీ బహిరంగ సభ
- రైతుసంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి



తుర్కయంజాల్, విశాలభారతి:
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి 100ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 28న తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి వెల్లడించారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావుసహా రాష్ట్ర నాయకులు పల్లా వెంకటరెడ్డి, పశ్య పద్మ, ఆందోజు రవీంద్రచారి, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. సభను ప్రజలు ఘన విజయం చేయాలని మాధవ రెడ్డి కోరారు.

# శివోహం

- మహాశివరాత్రి సందర్భంగా కిటకిటలాడిన ఆలయాలు
- శివలింగాలకు అర్చనలు, అభిషేకాలు
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు



తుర్కయంజాల్,విశాలభారతి:
మహాశివరాత్రి సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిపోయాయి. దేవాలయాల ప్రాంగణాలు శివనామస్మరణలతో మార్మోగాయి. ఏవీ నగర్‌లోని ఆదివేంకటేశ్వరస్వామి ఆలయానికి, మునగనూరులోని స్వయంభు మల్లన్నగుట్టపై ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుంచే ఇష్ట దైవాన్ని దర్శించుకునేందుకు ఆలయాల్లో భక్తులు క్యూ కట్టారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని శివలింగాలకు అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు చేశారు భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మల్లన్నస్వామి గుట్టపై కాంగ్రెస్ నాయకుడు, కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాసం, జాగరణ దీక్షలను అత్యంత నిష్ఠతో ఆచరిస్తున్న భక్తులకు ఆ శంకరుడు సకల శుభాలను, ఆనంద ఆరోగ్యాలను అనుగ్రహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.






# శివాలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

- బీరాంగూడ గుట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు

పటాన్ చెరు,విశాలభారతి
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శివాలయాలను దర్శించుకున్నారు.అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంజీర నగర్ కాలనీలో గల శ్రీ మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పటాన్ చెరు పట్టణంలోని మహదేవుని ఆలయం, మాణిక్ ప్రభు శివాలయం, జెపి కాలనీ ఉమామహేశ్వర దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంగారెడ్డి మండలం ఫసల్ వాది గ్రామ శివారులో శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర సిద్ధాంతి గార్ల ఆధ్వర్యంలో మహాశివరాత్రి పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కోటి రుద్రాక్ష లింగార్చన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వర సిద్ధాంతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రాక్ష మాలను అందించారు. త్వరలోనే పీఠాన్ని దర్శించి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యాపీఠం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, బీరంగూడ ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మాజీ చైర్మన్ తులసి రెడ్డి, ఆలయ ఈవో శశిధర్, నర్రా బిక్షపతి, కొమరగూడెం వెంకటేష్, వెంకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
27.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



వాజేడు, విశాలభారతి:
మండల పరది గ్రామాల్లో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వాజేడు మండలం ప్రజలు ఉదయాన్నే గోదావరి నది స్నానాన్ని ఆచరించి మహిళలు భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణం స్మరించుకుంటూ శివపార్వతులను పూజించారు. బుధవారం రాత్రి వాజేడు, ప్రగల్లపల్లి, అయ్యవారిపేట, పేరూరు గ్రామాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూలు పండ్లు నైవేద్యాలు సమర్పించి, శివపార్వతుల పెళ్లి మహోత్సవం ఘనంగా నిర్వహించారు.



# మహాశివ లింగానికి పాలాభిషేకం

- పాల్గొన్న బత్తుల విప్లవ గౌడ్

చౌటుప్పల్, విశాలభారతి:
పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు లో గల నూతన శివాలయంలో బత్తుల విప్లవ కుమార్ దంపతులు మహా శివరాత్రి సందర్భంగా మహా శివలింగానికి పాలాభిషేకం చేసి, ఉపవాస దీక్షలు చేసిన భక్తులకు పండ్ల పంపిణీ చేశారు.తదనంతరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భక్తి, శ్రద్ధ, మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక అయిన మహా శివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.ఈ పవిత్రమైన రోజున భగవంతుడు శివ శంకరుడు మన జీవితాలలో శాంతి, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు ప్రసాదించాలని ,మహా శివరాత్రి పర్వాదినం ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక శాంతిని, సమృద్ధిని కలిగించాలని కోరుకుంటున్నాని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివమాల స్వాములు మరియు శివ భక్తులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

- అల్లెం కోటి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



మణుగూరు, విశాలభారతి:
ఏజన్సీ ప్రాంతంలోనీ గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఉన్న హాస్టల్ వార్డెన్ ల తీరు, నిర్లక్ష్యం పిల్లల ఉజ్వల భవిషత్ కు ఆటంకంగా మారిపోతుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి వాపోయారు. బుధవారం నాడు ఆయన పాఠశాలలను సందర్శించి మాట్లాడారు ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల హాస్టల్( మణుగూరు) లో వార్డెన్ కుంజ మహాలక్ష్మి చర్యలు అద్దం పడుతున్నాయని అన్నారు. హాస్టల్ లో ఉంటున్న పిల్లల పర్యవేక్షణను చూడాల్సిన వార్డెన్ తన విధులను మర్చిపోయి ఇష్టాను రీతిలో వ్యవహరిస్తూన్నారని, పిల్లల యోగక్షేమాలపై పై అధికారులకు తెలపల్సిన రిపోర్టులను కూడా వారి సొంత నిర్ణయాలతో పంపిస్తున్నారని, దీంతో జ్వరం, జలుబు, దగ్గు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఇమె చర్యలు మానసిక ఆందోళనను కలిగిస్తుందని పేర్కొన్నారు. వార్డెన్ లు హాస్టల్ క్వార్టర్స్ లో ఉంటూ పిల్లల పర్యవేక్షణ చెయ్యాలనీ ఐటీడీఏ అధికారులు చూసిస్తున్న ఆమె పిల్లలకు సక్రమంగా అందుబాటులో ఉండడం లేదని ఇందుకు ఆమె ఇంటి నుండి రావడమే కారణమన్నారు. క్రింది స్థాయి తరగతుల విద్యార్థులతో వ్యక్తిగత పనులు చెపిస్తున్నారని, హాస్టల్ లో మరుగు దొడ్లు ఆసౌకరంగా ఉన్న, పిల్లల రూం లలోనీ ఫ్యాన్ లు సరిగా తిరగకున్న పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర కమిటీ డిమాండ్ మేరకు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (మణుగూరు) హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



## శివనామ స్మరణతో మార్మోగిన పొనుగోడు శివాలయం

గరిడేపల్లి, విశాలభారతి:
మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో శివాలయంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు పోటెత్తారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు ,అభిషేకాలు, పూజలు కొనసాగాయి. భక్తులు ఉపవాస దీక్ష చేపట్టారు. పలు ఆలయాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కనుల పండుగగా సాగింది. పొనుగోడు గ్రామంలోని త్రి లింగేశ్వర స్వామీ సన్నిధిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రంతా భక్తిశ్రద్ధలతో భక్తులు శివ జాగరణ చేశారు. భక్తి పాటలు గాన కచేరీలతో పాటు ఆలయాల్లో పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించినారు. శివాలయం కమిటీ ఆధ్వర్యంలో శివుని దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ శివరాత్రి ఉత్సవాల్లో గ్రామ పెద్దలు మహిళలు యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- మండలాల వారీగా టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల వివరాలు
- తాసిల్దార్ అద్దంకి నరేష్



పినపాక, విశాలభారతి:
మండలంలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం చేశామని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్టుగా తెలిపారు. పినపాకలో 35 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున 48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సైలెన్స్ పీరియడ్లో సభలు సమావేశాలు, రాజకీయపరమైన సంక్షిప్త సందేశాలు బల్క్ ఎస్ఎంఎస్ పంపడం పై నిషేధం విధించినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఉత్తర్వులు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఇండియన్ పాస్పోర్ట్, సర్వీస్ ఐడెంటిటీ కార్డు విత్ ఫోటోగ్రాఫ్, అఫీషియల్ ఐడెంటి కార్డు, సర్వీస్ ఐడెంటి కార్డు, ఇస్యుస్ బై ద ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్, డిగ్రీ, డిప్లమా, ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ సర్టిఫికెట్, ప్రత్యేక వైకల్యాం ఐడి కార్డు వీటిలో ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకువెళ్లాలి అని వారు అన్నారు. యూనివర్సిటీ అలాగే జిల్లా వ్యాప్తంగా ఓట్లను పరిశీలిస్తే పరిశీలిస్తే కొత్తగూడెం 180, చుంచుపల్లి 188, లక్ష్మీదేవిపల్లి 89, సుజాతనగర్ 63, పాల్వంచ 247,చంద్రుగొండ 17, అన్నపురెడ్డిపల్లి 20, ములకలపల్లి 26, అశ్వరావుపేట 47, దమ్మపేట 76, అశ్వాపురం 37, ఆళ్లపల్లి 13, మణుగూరు 122, కరకగూడెం 19, గుండాల 13, ఇల్లెందు 218, టేకులపల్లి 134, భద్రాచలం 253, దుమ్ముగూడెం 61, చర్ల 51, బూర్గంపాడులో 57 మంది ఓటర్లున్నారు.



## మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి
మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం ఆలయాలలో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. యాచారం మండలంలోని గన్గల్ , నంది వనపర్తి గ్రామాల్లోని శివాలయాల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆలయాలు కిటకిటలాడాయి. అనంతరం గడ్డమల్లాయ గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అన్నారు. నిత్య జీవితంలో వారానికి ఒక్కసారైనా దేవాలయాల్లో గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డ మల్లయ్య గూడ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇక్కె శరమంద, మాజీ సర్పంచ్ ఇక్కె మల్లేష్ , యార అశోక్ , ఆచ్చన యాదయ్య, యార జంగయ్య , పాండు రంగారెడ్డి, బీరప్ప, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి

- కందగట్ల అనంత ప్రకాష్



పాలకీడు, విశాలభారతి:
జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిజాయితీపరుడు, నిరాడంబరుడు విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల సమస్యలపై గత ఆరు సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ఉమ్మిడి నల్లగొండ జిల్లా డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు కందగట్ల అనంత ప్రకాష్ కోరారు. గత రెండు రోజులుగా పూలరంగడు, మరియు కొంతమంది ఉపాధ్యాయులను ఆర్థిక ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దేశంలో భావి భారత నిర్మాతలుగా, విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యతలు ఉన్న ఉపాధ్యాయులందరూ ఆలోచించి,ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అణగారిన వర్గాల ప్రజల కోసం గొంతు విప్పుతున్న నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతున్నాను. కొంతమంది ఉపాధ్యాయులు పోటీ చేసిన వాళ్లలో పూలరంగడు లాంటి వాళ్లు ప్రబలాబాలు పెట్టినప్పటికీ,ఎదురు తిరుగుతుండటం శుభపరిణామని ఆయన అన్నారు. విద్యాధికులు అయిన మీరు ప్రభుత్వ విద్య వ్యవస్థను, మీ సమస్యల పరిష్కారం కోసం కాపాడడానికి నిరంతరం పనిచేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించాలని కోరారు.



## ఉద్యమ కారులను ప్రభుత్వం వెంటనే ఉద్యమ సాధకులుగా గుర్తించాలి

సైదాపూర్ విశాలభారతి:
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించి పోస్ట్ ఆఫీస్ డబ్బాలో పోస్ట్ కార్డు లను వేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమ కారుల అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్ సైదాపూర్ మండల అధ్యక్షులు వస్తాదుల సదానందం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డులు వేస్తూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ 250 గజాల ఇంటి స్థలం తో పాటు నెలకి 25000 రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించి ఒక ఐడి కార్డ్ ఇచ్చి తెలంగాణ సాధకులుగా గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు బైర శ్రీనివాస్,గడ్డం స్వామి,తూటీ శ్రీనివాస్,శీరంశెట్టి శ్రీనివాస్,గొడిశాల కిరణ్ లు పాల్గొన్నారు.



## పిల్లలమర్రి గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట, విశాలభారతి:
పిల్లలమర్రి గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, శివరాత్రి పర్వదినాన పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై వుండాలని, కాకతీయుల కాలంనాటి పురాతన శివాలయాలను మహా శివరాత్రి పర్వదినం రోజున సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకోవడం సంతోషంగా వుందని, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం మహా శివరాత్రి సందర్భంగా పిల్లలమర్రి గ్రామంలోని పురాతన కాకతీయుల కాలం నాటి శ్రీ ఎరకేశ్వర ఆలయం, మహదేవ నామేశ్వర ఆలయం, చెన్న కేశవ స్వామి ఆలయం, ప్రసన్నాంజనేయస్వామివారి ఆలయాలను దర్శించి పటేల్ రమేష్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని ఆకాంక్షించారు. పర్యాటక శాఖ ద్వారా పిల్లలమర్రి గ్రామంలో పర్యాటక అభివృద్ధి కోసం కోటిన్నర రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. గ్రామంలో స్థల సేకరణ చేసిన తరువాత టూరిజం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. టూరిజం కార్పోరేషన్ ద్వారా ఇంకా రెండు కోట్ల రూపాయలు కేటాయించి పిల్లలమర్రి గ్రామాన్ని ఉత్తమ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి,గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని, జ్యోతి కరుణాకర్, పిల్లల రమేష్ నాయుడు, దొంతిరెడ్డి సైదిరెడ్డి, ఫారూక్, బైరబోయిన శ్రీనివాస్, సైదిరెడ్డి, ,వల్దాసు దేవేందర్, బొలిశెట్టి మధు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మణుగూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

మణుగూరు, విశాలభారతి:
మహాశివరాత్రిని పురస్కరించుకుని పాత మణుగూరులోని నీలకంతేశ్వరాలయం వద్ద భక్తులకు మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం సంయుక్త ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, బొగ్గవరపు అంజలిలు మాట్లాడుతూ ప్రతి యేటా మహాశివ రాత్రి సందర్భంగా ప్రాచీన ఆలయం వద్ద భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ వాసవీక్లబ్ ఆనవాయితీ అన్నారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా క్లబ్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 4వేల మందికి పైగా దర్శనం చేసుకున్న భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం తలపెట్టిన వాసవీ క్లబ్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు దోసపాటి నాగేశ్వర రావు, రీజనల్ చైర్మన్ దోసపాటి స్వర్ణ, ఐపీసీ బండారు నర్సింహారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ చిట్టూరి శేషుబాబు పాల్గొన్నారు.

## అయోధ్య రామ్ లల్లాను దర్శించుకున్న బీజేపీ నాయకులు

ఆమనగల్లు,విశాలభారతి :
అయోధ్య రామ మందిరంలో కొలువుదీరిన రామ్ లల్లాను బుధవారం ఆమనగల్ మండలం సాకిబండ తండా తుల్జా భవాని యూత్ సభ్యులు,బీజేపీ నాయకులు దర్శించుకున్నారు. వారు మాట్లాడుతూ. రామ మందిర దర్శనం ఎంతో అనుభూతి నిచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా బీజేవైఎంకో కన్వీనర్ రవి రాథోడ్,నాయకులు శత్రు, శేఖర్, రమేష్, గోపి, మోతిలాల్,సిద్ధు పాల్గొన్నారు.



# యోగా ద్వారా మానసిక శారీరక దారుఢ్యం

- యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగ గురువులకు సన్మానం
- నూనె సురేందర్ గురూజీ మరియు గారెల వెంకటేష్ ముదిరాజ్ గురువుకి ఘన సన్మానం
- షేక్ ఖాసిం మరియు ఆనంద్ రావు, భేరి రామచందర్ యాదవ్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** యోగా ద్వారా మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చు నిత్యం యోగా చేయడం వల్ల మానసిక శారీరక దారుఢ్యాన్ని పెంచుకోవచ్చని గుల్మోహార్ పార్క్ లో నిర్వహించిన ఏడవ పతాంజలి ఉచిత యోగ వార్షికోత్సవ దినం సందర్భంగా కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తెలియజేశారు. యోగ వల్ల ఏకాగ్రత పెరుగుతుందని అందరూ ప్రతిరోజు ఒక గంట యోగాకి కేటాయించాలని కోరారు. రోగం వచ్చాక నయం చేసుకోవడం కంటే ముందే నిరోధించుకోవాలని నిత్యం యోగా చేయడం వలన బిపి షుగర్ మరియు క్యాన్సర్ వంటి దీర్యకాలిక వ్యాధులను నియంత్రించుకోవచ్చని యోగ గురూజీ నూనె సురేందర్ పటేల్ తెలియజేశారు. ఏడు సంవత్సరాల నుండి గుల్మోహార్ పార్కులో నిత్యం ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 గంటల వరకు యోగా తరగతులు జరుగుతున్నాయి. అందరికీ యోగా పైన అవగాహన రావాలని యోగా తరగతులకు హాజరుకావాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని యోగా గురూజీ గారెల వెంకటేష్ తెలియజేశారు.

సీనియర్ సభ్యులు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఉచిత యోగ మనకు అందుబాటులో ఉండటం మన అదృష్టమని అన్నారు. ఈ సదుపాయాన్ని అందరూ వినియోగించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. హాస్పిటల్లో అధిక బిల్లులు చెల్లించడం కన్నా ఒక గంట టైం కేటాయించి ఉచిత యోగ నేర్చుకోవడం ఉత్తమం ఆరోగ్యకరం అని అన్నారు. మనిషికి ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. నెల అంత కష్టపడి సంపాదించిన సంపదనంత హాస్పిటల్ బిల్లులా కట్టే కంటే ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మనది కాదనుకొని ఒక గంట యోగాకు కేటాయిస్తే కుటుంబం మొత్తం హాయిగా జీవించేయొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్షికోత్సవంలో పాల్గొన్న వారిలో ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, సీనియర్ సభ్యులు అన్నపూర్ణ, అమృత, లక్ష్మి, ఉదయ్ కుమారి, శశి, వసుంధర, పుష్ప, పద్మ, రాధ, భార్గవి, రాజనాల రాజేంద్రప్రసాద్ తెలంగాణ ఏపీ సినిమా డిస్టిబూటర్ సెక్టార్ సెక్రెటరీ సినిమా ప్రొడ్యూసర్, దీప, రవికాంత్, నాగేష్‌నాయక్ ధనలక్ష్మి, కీమ్చంద్, శ్రీశైలం,సురేష్ , శ్రీరామ్, ప్రసాద్ జూనియర్, సాయినాథ్, భీమేష్ రెడ్డి, సద్గుణ, రాజు, సదానంద్, సత్యనారాయణ, స్వప్న, కళ్యాణి, వరప్రసాద్ రెడ్డి, శ్రీహరి, గణేష్, అజయ్ యాదవ్, మరియు 60 మంది సభ్యులు పాల్గొన్నారు.

## త్రీకోటేశ్వర స్వామి గిరిజనుల దశాబ్దల నమ్మకం

**నర్సింహులు పేట, విశాలభారతి:** మండల కేంద్రంలోని గొపతండ గ్రామపంచాయతీ ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి ఉత్సాహలు మహాశివరాత్రి పర్వదినం నాడు ఘనంగా జరుగుతాయి. గిరిజనులు గత కొన్ని దశాబ్దాల నమ్మకంతో వారి పూర్వీకుల నుండి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా గోపతండ గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల గిరిజన గ్రామపంచాయతీల నుండి కొన్ని వందల మంది కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దర్శనానికి బయలుదేరారు.



# ఎన్నికలకు అంతా సిద్ధం

- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్.
- పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు పరిశీలన.
- కలెక్టర్ తేజస్ నంద్ పవార్.

**సూర్యాపేట,విశాలభారతి:** నల్గొండ, ఖమ్మం, వరంగల్ శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సూర్యాపేట జిల్లా సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ బుధవారం సందర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీ.ఓ, ఏ.పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఆర్టీసీ బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని తెలిపారు. ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు పీ.ఓ, ఏపీ.ఓ, ఇద్దరు ఓపీఓలతో పాటు అదనపు సిబ్బందిని నియమించామని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తేజస్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి రాంబాబు , ఆర్డిఓ వేణుమాధవ్, పోలింగ్ సిబ్బంది, ఇతర అధికారులు ఉన్నారు.







# ఓం నమ: శివాయ నామస్మరణతో మారుమోగిన పిల్లలమర్రి శివాలయాలు

- భక్తుల రద్దీతో కిటకిటలాడిన దేవాలయాలు
- అభిషేకాలు , ప్రత్యేక పూజలతో తరించిన భక్త జనం
- దేవాలయాలను సందర్శించిన ప్రముఖులు



**సూర్యాపేట,విశాలభారతి:** హిందువులు పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఎక్కువ సంఖ్యలో నిర్వహించుకునే పండుగల్లో మహాశివరాత్రి ఒకటి. శివరాత్రి రోజున శివున్ని పూజిస్తే విశేష పుణ్యఫలాలు అందుతాయని పురాణాలు చెప్తున్నాయి. పరమశివుడు లింగ రూపంలో ఉద్భవించిన శివరాత్రి వేడుకలకు దాదాపు అన్ని గ్రామాల్లో చిన్న, పెద్ద దేవాలయాల్లో శివ పార్వతుల కళ్యాణం నిర్వహించి జాగరణ చేయడం ఆనవాయితీ. జిల్లాలో ప్రసిద్ధి చెందిన చారిత్రక దేవాలయాలైన పిల్లలమర్రి శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున మూడు గంటలనుండే ప్రారంభమైన మహాన్యాస పూర్వక రుద్రాభిషేకానికి భక్తులు భారీగా తరలివచ్చారు. మహాదేవ నామేశ్వర స్వామి, త్రికూటాలయాలలో సామూహిక అభిషేకాలు నిర్వహించారు.

**పోటెత్తిన భక్తజనం**

హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో భక్తులు పులకించిపోయారు. అభిషేకాలు, పూజలు చేసి దీక్షలు చేశారు. ఏటేటా పెరుగుతున్న భక్తుల రద్దీతో క్యూలైన్లలో బారులు తీరారు.

**శివాలయాలను సందర్శించిన ప్రముఖులు**

మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి సునీత దంపతులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దంపతులు, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లావణ్య దంపతులు సందర్శించి పూజలు చేశారు.

**రాత్రి జరగనున్న కళ్యాణం**

మహా శివరాత్రి పర్వదినాన రాత్రి 12 గంటలనుండి శివపార్వతుల కళ్యాణం జరగనుంది. ముందుగా ఎరకేశ్వర స్వామి దేవాలయం లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉపవాసం, జాగరణ ఉండే భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలిరానున్నారు.

**పోలీసుల బందోబస్తు భేష్**

పిల్లలమర్రి శివాలయాలకు ఏటేటా పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సూర్యాపేట డిఎస్పీ మంగళవారం సందర్శించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి పలు సూచనలు చేశారు. సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ ఆధ్వర్యంలో బుదవారం తెల్లవారు జామునుండే బందోబస్తు చేపట్టారు. గతంతో పోలిస్తే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

# బలపడ్డ బహుజనవాదం.. పూల గెలుపు ఖాయం

- ఏ నోట విన్నా 'మార్పు కావాలి.. రవి అన్న రావాలి' అనే నినాదం
- బీసీవాదాన్ని నిలబెట్టుకునేందుకు ఏకమైన సంఘాలు
- అంతేస్థాయిలో టీచర్లు, అధ్యాపకుల మద్దతు
- పరిణతి ఉన్న నాయకుడికి పట్టం కట్టేందుకు సిద్ధమైన ఓటర్లు

**వరంగల్/నల్లగొండ, విశాలభారతి:** తెలంగాణవ్యాప్తంగా బీసీవాదం వినిపిస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడ్డ బీసీ అభ్యర్థుల పట్ల ఆసక్తి నెలకొంది. రాబోయే రోజులకు రెఫరెండంగా వీటిని భావిస్తున్న బీసీ నేతలు.. బీసీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఐక్యంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు భారీస్థాయిలో మద్దతు లభించడం, బీసీ సంఘాలన్నీ ఐక్యంగా ప్రచారం చేయడం గెలుపు సంకేతాలుగా మారుతున్నాయి. ఉపాధ్యాయ, అధ్యాపకుల్లో ఏ నోట విన్నా 'మార్పు కావాలి.. రవి అన్న రావాలి' అనే నినాదం వినబడుతోంది.పీఆర్టీయూ నేతగా, ఆరు సంవత్సరాలు ఎమ్మెల్సీగా బాధ్యతల్లో ఉన్న పూల రవీందర్ అందరికీ సుపరిచితులే. బహుజన బీసీ బిడ్డగా సౌమ్యుడిగా, అందరి నోళ్లలో నాలుకగా మెదిలారు. టీచర్లకు సంబంధించి మండలిలో అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. నిరంతరం తన గొంతు వినిపించి ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షమేనని చాటుకున్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆయన నిరాడంబరత, నిజాయితీకి అనూహ్య మద్దతు లభించింది. పీఆర్‌టీయూ నేపథ్యం ఉన్న అభ్యర్థులతో పోటీ ఉన్నప్పటికీ ముందంజలో పూల రవీందర్ ఉన్నట్టు చర్చ సాగుతోంది. పదుల సంఖ్యల్లో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, బీసీ సంఘాలు, యువజన సంఘాలు కూడా మద్దతు పలికాయి.

**ముందు నుంచీ ప్రణాళిక బద్ధంగా..**

టీచర్ల జేఏసీ జాక్టో తరఫున ఎమ్మెల్సీ బరిలో ఉన్న పూల రవీందర్.. మొదట్నుంచి ప్రణాళికబద్ధంగా ప్రచారం చేపట్టారు. బీసీ సంఘాల మద్దతు కూడగట్టడంలో సఫలమయ్యారు. ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలో 25,797 ఓట్లలో 20వేల ఓట్లు బీసీ ఉపాధ్యాయ ఓటర్లవేకావడం ఆయనకు కలిసొచ్చే అంశం. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో ఆయన జాక్టో నేతలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్కూళ్లు, కాలేజీల సిబ్బందితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రాంతానికి వెళ్లి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. మద్దతునివ్వాలని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ఎన్నో సమస్యలపై అవగాహన, అనుభవం ఉన్ననేతగా ఆయనకు స్పందన కూడా అంతేస్థాయిలో వచ్చింది. పాఠశాలలు, టీచర్ల జీవితాలు, విద్యారంఘంలో మార్పు రావాలంటే రవీందర్ రావాలనే వాదాన్ని బలంగా తీసుకెళ్లారు.

**బహుజనవాదం భారీగా..**


ఇప్పటికే బీసీ సంక్షేమ సంఘం, ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ విశ్రాంత ఉద్యోగుల ఫోరం, బీసీ యువజన సంఘం సహా బీసీ కుల సంఘాలు రవీందర్‌కు మద్దతు ప్రకటించాయి. తీన్మార్ మల్లన్న టీం సైతం ప్రతి జిల్లాల్లో ఆయన కోసం ముమ్మర ప్రచారం చేపట్టింది. ఇతర బీసీ ప్రత్యర్థులకు లభించిన మద్దతు రవీందర్‌కు దక్కిందనే చర్చ కూడా సాగింది. దానికి కారణం.. ఆయన గత నేపథ్యం, అనుభవం, అంకిత భావమేనని ఉపాధ్యాయుల భావిస్తున్నారు. ఇది తనకు సంబంధించిన ఎన్నిక కాదని, బీసీల ఆత్మగౌరవ పోరాటానికి జరిగే ఎన్నికని రవీందర్‌తో పాటు బీసీ సంఘాలు కూడా నినదిస్తున్నాయి. ఈ గెలుపు భవిష్యత్తు రాజకీయాల్లో మరింత బీసీవాదాన్ని బలపరుస్తుందని చెబుతున్నారు. బీసీ, ఎస్సీ, మైనార్టీలు కూడా ఏకమవ్వాలని ఈ సందర్భంగా వారు కోరుతున్నారు.

**టీచర్లు, అధ్యాపకుల కోసం ప్రశ్నిస్తా**

గత ఆరేండ్లలో నేను చేసిన పని ఉపాధ్యాయులకు తెలుసు. ఇంకా ఎంతో చేయాల్సి ఉంది. వాళ్ల సమస్యలపై నిరంతరం మండలిలో గొంతెత్తుతా. సీపీఎస్ రద్దు చేయించి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కృషి చేస్తా. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు ఇంక్రిమెంట్ తో పాటు డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా. హెల్త్ కార్డులు, కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, కాలేజీల్లో ఖాళీల భర్తీల వంటి సమస్యలన్నింటినీ తీర్చేదిశగా పనిచేస్తా. అందుకే నేడు జరిగే పోలింగ్‌లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా.

**- పూల రవీందర్, ఎమ్మెల్సీ అభ్యర్థి**





ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలు - 2025

MODEL BALLOT PAPER

| S.No. | Name of the Candidate | Photo of the Candidate | Mark order of preference | S.No. | Name of the Candidate | Photo of the Candidate | Mark order of preference |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | | | 11 | | | |
| 2 | | | | 12 | | | |
| 3 | | | | 13 | | | |
| 4 | | | | 14 | | | |
| 5 | | | | 15 | | | |
| 6 | | | | 16 | | | |
| 7 | | | | 17 | POOLA RAVINDAR పూల రవీందర్ | | 1 |
| 8 | | | | | | | |
| 9 | | | | 18 | | | |
| 10 | | | | 19 | | | |

పూల రవీందర్ గారికి
అమూల్యమైన మీ ప్రథమ (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ప్రార్థన

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం,
27.02.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
6



## శివయ్య దీవించు

**ఆమనగల్లు,విశాలభారతి :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళపల్లి,మైసిగండి, అమనగల్లు స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య కన్నులపండువగా నిర్వహించారు.ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి పురస్కరించుకొని కడ్తాల్,అమనగల్లు, తలకొండపల్లి మండలాలోని క్షేత్రాల్లో భక్తులతో కిక్కిరిశాయి.మైసిగండిఆలయంలో స్వామివారికి క్షీరాభిషేకం, అయ్య సాగరంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## గట్టుఇప్పలపల్లి మండలం చేయాలని స్పీకర్కు వినతి



**ఆమనగల్లు,విశాలభారతి :** తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కువిజ్ఞప్తి చేశారు. బుధవారం మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయనను కలిసిన వారు 300 రోజులుగా దీక్షలు చేస్తున్నామని,గ్రామ పంచాయతీల తీర్మానాలను అందించామని పేర్కొన్నారు.సమస్యను క్యాబినెట్లో చర్చించి ఫీజిబిలిటీ ఉంటే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.



## పిల్లలమర్రి శివాలయంలో దైవ దర్శనం చేసుకున్న ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

**సూర్యాపేట,విశాలభారతి:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కుటుంబ సమేతంగా పిల్లలమర్రి శివాలయం నందు దైవ దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని, ఉత్సవాలను అందంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ వారు ఎస్పి గారి కుటుంభానికి దేవాలయం చిత్రపట జ్ఞాపికను బహూకరించారు. అనంతరం దేవాలయం వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించి భక్తుల సౌకర్యార్థం పని చేయాలని అన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజల రక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రముఖ శివాలయాలు, ఇతర దేవాలయాల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశాం అని తెలిపినారు. ఎస్పి వెంట సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ ఐ బాలు నాయక్, సిబ్బంది ఉన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ

- శ్రీశైలం మల్లికార్జున స్వామిని తలపించే విధంగా అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి మల్లప్ప గుట్ట బ్రహ్మోత్సవాలు
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**ఆమనగల్లు,విశాలభారతి :** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం సమీపంలో శ్రీ మల్లికార్జున స్వామి మల్లప్ప గుట్ట బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీ మల్లికార్జున స్వామి మల్లప్ప గుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం నిర్వహించిన కళ్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్కర్నూలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులుఆచారి,పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ లు హాజరై స్వామివారికి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి దేవాలయం కూడా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించే విధంగా చూస్తానని అన్నారు.నేడు ఎంతో పవిత్రమైన రోజని మీరు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ పై మీ ఆదర అభిమానాలు ఎల్లవేళలా కొనసాగాలని, సీఎం రేవంత్ రెడ్డి ని కూడా ఆశీర్వదించే విధంగా ప్రతి ఒక్కరూ మొక్కుకోవాలని,ఆరు గ్యారెంటీ పథకాలు అమలు జరగాలంటే రేవంత్కు భగవంతుడు కూడా సహకరించి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన కోరారు. అంతకుముందు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మల్లప్పగుట్ట అభివృద్ధికి ట్రస్ట్ సభ్యులు ఎంతగానో కృషి చేస్తున్నారని, ప్రభుత్వం కూడా తోడ్పాటు అందిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ దేవాలయం అభివృద్ధి జరిగితే శ్రీశైలం మల్లికార్జున స్వామిని తలపించే విధంగా రూపాంతరం చెందుతుందని కసిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మల్లప్ప గుంటకు వచ్చే రహదారిని బీటీ రోడ్డుగా మార్చి భక్తుల ఇబ్బందులను తీర్చాలని అన్నారు.శివరాత్రి పూజలు తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి, శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గీతా నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

- సమస్యలన్నింటికీ పరిష్కార మార్గాలు ఉన్నాయి
- నిత్యం అందుబాటులో ఉండి తలలో నాలుకలా మెదులుతా
- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి
- మల్క కొమరయ్య

# టీచర్ల ఆత్మగౌరవ గొంతుకనవుతా..!

## ఒక్కసారి ఆశీర్వదించండి.. మీకోసం నిలబడతా












**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడంలో తానూ సైనికుడిలా పనిచేస్తానని, వారి ఆత్మగౌరవ గొంతుకగా నిలుస్తానని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య అన్నారు. కొన్ని సంవత్సరాలుగా వివిధ డిమాండ్లు నెరవేరక అనుభవిస్తున్న వేదనకు పరిష్కార మార్గాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదరించాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను శాసనమండలికి పంపాలని విన్నవించారు. నేడు పోలింగ్ సందర్భంగా ఉపాధ్యాయ, అధ్యాపకులకు తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని, గత పరిస్థితులన్నీ గమనించుకుని ఓటు వేయాలని కోరారు.

**సర్ నమస్తే.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఎలా సాగింది...?**

**కొమరయ్య :** నమస్తే మిత్రమా.. ఎన్నికల ప్రచారం బాగానే సాగింది. ఎక్కడికెళ్లినా ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి మంచి స్పందన కనిపిస్తున్నది. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇప్పటికే విస్తృతంగా పర్యటించాను. ఏ టీచర్ ను కలిసినా.. వారి సమస్యలు నా దృష్టికి తీసుకువస్తున్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే.. మండలిలో వాటిపై పోరాడుతాననే భరోసా వారికి ఇస్తూ.. ముందుకు కదులుతున్నాను.

**మీకు ఎవరితో పోటీ అనుకుంటున్నారు..?**

**కొమరయ్య :** అవును పీఆర్టీయూ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కానీ ఉపాధ్యాయ, అధ్యాపక లోకం వీరిద్దరినీ నమ్మడం లేదు. ఆరేండ్లు సమయం ఇచ్చినా టీచర్ల సమస్యలపై సర్కారుతో పోరాడకుండా ఉన్న రఘోత్తం రెడ్డి అభ్యర్థిత్వాన్ని టీచర్లు బలపరచడం లేదు. పైగా ప్రభుత్వం 317 లాంటి చీకటి జీవో తెస్తున్న సందర్భంలో ఆయన ప్రశ్నించకుండా.. సర్కారు అడుగులకు మడుగులొత్తారు. ఉపాధ్యాయుల విశ్వాసాన్ని వమ్ము చేశారు. కాబట్టి ఈ ఎన్నికల్లో ఆయనకు ఎవరూ ఓటు వేసే పరిస్థితి లేదు. మరో వ్యక్తి వంగ మహేందర్ రెడ్డి గురించి చెప్పాలంటే.. ఆయన రియలెస్టేట్ దందా కోసం పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి వదిలి.. బాగా డబ్బులు కమాయించి పీఆర్టీయూ నుంచి కోట్లు ఖర్చు పెట్టి టికెట్ తెచ్చుకున్నాడనే చర్చ నడుస్తున్నది. స్వయంగా పీఆర్టీయూ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన రఘోత్తం రెడ్డే ఈ విషయాన్ని మొన్నా ఈ మధ్య ప్రెస్ క్లబ్ లో చెప్పారు. వంగ మహేందర్ రెడ్డి పీఆర్టీయూ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డికి రూ.12 కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నాడని, ఆ డబ్బులతో ఆయన నల్గొండ ఖమ్మం వరంగల్ స్థానం నుంచి ఎమ్మెల్సీగా బరిలో ఉన్నారని ఆరోపించారు. అట్లాంటి వ్యక్తిని టీచర్లు ఎలా నమ్ముతారు? కాబట్టి వీరిద్దరిపై ఉపాధ్యాయ, ఉద్యోగ మిత్రులెవరికీ విశ్వాసం లేదు. ఇటీవలే పీఆర్టీయూకు రాజీనామా చేసిన ఇన్నారెడ్డి కూడా పోటీలో ఉన్నాడు. ఆయన కూడా ఎమ్మెల్సీ సీటు రాకపోవడంతో సంఘానికి వ్యతిరేకంగా బరిలో ఉన్నారు.

**పెద్ద సంఘం, ఏండ్ల చరిత్ర ఉన్న పీఆర్టీయూపై అవినీతి ఆరోపణలపై ఏమంటారు?**

**కొమరయ్య :** సంఘమేదైనా నేను గౌరవిస్తాను. మీరు అన్నట్టుగానే పీఆర్టీయూ పెద్ద సంఘంగా గుర్తింపు పొందిన మాట వాస్తవం. అయితే ఒకప్పటి విలువలు, నిజాయితీ, టీచర్ల సమస్యలపై చిత్తశుద్ధి ఇప్పుడు ఆ సంఘం రాష్ట్ర నాయకత్వంలో లేదు. ఇటీవలి అవినీతి ఆరోపణలే దానికి ఉదాహరణ. సంఘంలోని మెజార్టీ సభ్యుల మనోభావాలకు, ఆలోచనలకు ఏ మాత్రం గౌరవం ఇవ్వనప్పుడు.. ఆ సంఘం నాయకత్వంపై సభ్యులకు విశ్వాసం పోతుంది. ఇప్పుడు ఆ సంఘానికి గత 60 రోజుల నుంచి అధ్యక్షుడే లేరు. అందుకు సరైన వ్యక్తికే ఓటు వేయాలని పీఆర్టీయూ సభ్యులు కూడా నిర్ణయాని కొచ్చారు. వంగ మహేందర్ రెడ్డి సోదరుడు ఎమ్మార్వో సంఘం రాష్ట్ర బాధ్యుడిగా ఉన్న రవీందర్ రెడ్డి అధికారిక దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదులందాయి. అది కూడా సంఘం ప్రతిష్టను దెబ్బతీసింది. పైగా అఫిడవిట్ లో తన ఆస్తులు రూ. 1.19 కోట్లుగా పేర్కొన్న వంగ మహేందర్ రెడ్డి.. రూ.12 కోట్లు ఖర్చు పెట్టి టికెట్ ఎలా కొనుక్కున్నారనే చర్చ పీర్టీయూలో సాగుతున్నది.

**గత నేతల మాదిరిగానే మీరూ ఉండరని నమ్మకమేంటీ..?**

**కొమరయ్య :** మంచి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు ఉపాధ్యాయులందరికీ సమాధానం తెలియాలి. బీజేపీ నన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. తపస్ సహా 15 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు నాకు సంపూర్ణ, స్వచ్ఛంద మద్దతు ప్రకటించాయి. నాకు ఒక్క అవకాశం ఇస్తే.. బీజేపీ ఎమ్మెల్సీగా మండలిలో టీచర్ల సమస్యలపై కొట్లాడుతా. బీజేపీ ఎమ్మెల్యే కానీ, ఎంపీ కానీ, ఎమ్మెల్సీ కానీ తనను గెలిపించిన పార్టీని కాదని అధికార పార్టీలో చేరడం జరగనే జరగదు. ఆ అవసరం మాకు లేదు. పైగా బీజేపీ ఉపాధ్యాయ సమస్యలపై గత సర్కారుతో తెగించి కొట్లాడిరది. స్థానికత కోసం మనం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణలో టీచర్లు వారి సొంత జిల్లాలో స్థానికేతరులుగా మారారు. గత సర్కారు తెచ్చిన 317 చీకటి జీవో రద్దు కోసం బీజేపీ ఎన్నో పోరాటాలు చేసింది. మండలిలో లేనప్పుడే ప్రజాక్షేత్రంలో టీచర్ల కోసం కొట్లాడినం.. రేపు మండలికి వెళ్తే తప్పకుండా టీచర్ల సమస్యలపై గొంతెత్తుతాం.

**మీరు గుర్తించిన అంశాలపై చివరగా ఏం చెప్తారు..?**

**కొమరయ్య :** ఉపాధ్యాయులను కలిసినప్పుడు ఎక్కువ మంది పీఆర్సీ, డీఏల పెండిరగ్, బిల్లుల బకాయిలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ కార్డులు, 317 జీవో, సీపీఎస్ రద్దు, కామన్ సర్వీస్ రూల్స్ లాంటి ప్రధాన సమస్యల గురించి చెప్పారు. కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్స్, పాలిటెక్నిక్, సింగరేణి ఉమెన్స్ కాలేజీలు.. ఇలా భిన్న రకాల స్కూళ్లలో పనిచేస్తున్న టీచర్లు, అధ్యాపకులకు భిన్న సమస్యలు ఉన్నాయి. ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్, పే స్కేలు అమలు వంటి కొన్ని ఆర్థికపరమైనవి, కొన్ని ఆర్థికేతర సమస్యలు ఉన్నాయి. ఇలాంటి అన్ని సమస్యలపై నాకు సంపూర్ణ అవగాహన ఉన్నది. వాటి పరిష్కారానికి నా దగ్గర స్పష్టమైన ప్రణాళిక ఉంది. ఎమ్మెల్సీగా నన్ను గెలిపిస్తే.. ప్రతి జిల్లాలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. ఎమ్మెల్సీ నిధులను ఉపాధ్యాయ, అధ్యాపక విద్యారంగ క్షేత్రానికి మాత్రమే ఖర్చు పెడతా. నేను సంపాదన కోసం రావడం లేదు. సర్వీస్ కోసం మాత్రమే వస్తున్నా. ఉద్యోగ, ఉపాధ్యాయ బంధువులారా నన్ను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి, పెద్దల సభకు పంపండి. మీ సేవకుడిగా పని చేస్తా..!

cinema updates

# కూలీ టీజర్ అప్డేట్



తమిళనాడు తో పాటూ తెలుగు రాష్ట్రాల్లో కూడా సూపర్ స్టార్ రజినీకాంత్ కు నెక్స్ట్ లెవెల్ క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. జైలర్ సినిమాతో మంచి బ్లాక్ బస్టర్ అందుకుని సాలిడ్ కం బ్యాక్ ఇచ్చిన రజినీకాంత్ రీసెంట్ గానే ఆ సినిమాకు సీక్వెల్ ను అనౌన్స్ చేశాడు. జైలర్ తర్వాత వేట్టయాన్ మూవీతో మరో సక్సెస్ అందుకుని మంచి ఫామ్ లో ఉన్నాడు రజినీ. ఇక అసలు విషయానికొస్తే ప్రస్తుతం రజనీకాంత్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో కూలీ కూడా ఒకటి. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ కు సంబంధం లేకుండా తెరకెక్కుతున్న ఈ సినిమా స్టాండ్ ఎలోన్ ఫిల్మ్ గా రూపొందుతుంది. కోలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, చిత్ర యూనిట్ కూలీ టీజర్ ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుందట. ఇప్పటికే టీజర్ ను లాక్ చేశారని, మరో రెండు వారాల్లో టీజర్ రిలీజ్ కానుందని, టీజర్ తో పాటూ రిలీజ్ డేట్ ను కూడా ఫిక్స్ చేసి, ఆ రోజే అనౌన్స్ చేయనున్నట్టు తెలుస్తోంది. టీజర్ కట్ ను చూసి రజినీకాంత్ మరియు టీమ్ చాలా హ్యాపీగా ఫీలయ్యారంటున్నారు. మార్చి 14న డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ కూలీ నుంచి ఏదైనా విజువల్ కంటెంట్ ను రిలీజ్ చేయాలనే ఆలోచనతో టీజర్ ను రిలీజ్ చేయనున్నారని అంటున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే షూటింగ్ పూర్తి చేసుకుని గుమ్మడికాయ కొట్టడానికి రెడీ అవుతుంది. పూజా హెగ్డే ఈ సినిమాలో రజినీ సరసన స్పెషల్ సాంగ్ చేయనుండగా, ఈ సినిమాలో టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాలో నాగార్జునతో పాటూ ఉపేంద్ర, సత్యరాజ్, శృతి హాసన్ తో పాటూ బాలీవుడ్ స్టార్ హీరో ఆమీర్ ఖాన్ కూడా క్యామియో చేయనున్నాడని అంటున్నారు. సన్ పిక్చర్స్ సంస్థ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

# ది ఐ ట్రైలర్ టాక్..!

సౌత్ స్టార్ హీరోయిన్ శృతి హాసన్ తన మొదటి హాలీవుడ్ సినిమాగా ది ఐ చేస్తుంది. కొన్నాళ్లుగా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా ట్రైలర్ రిలీజైంది. ది ఐ ట్రైలర్ చూస్తే ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్ గా అనిపిస్తుంది. ది ఐ ట్యాగ్ లైనే చావు అన్నదే ఎండ్ కాకపోతే ఏం జరుగుతుంది అన్నది పెట్టారు. హ్యాపీగా బోయ్ ఫ్రెండ్ తో ఎంజాయ్ చేస్తున్న శృతి హాసన్ లైఫ్ ఒక్కసారిగా తలకిందులు అవుతుంది. అంతేకాదు ఎవరో తనని చూస్తున్నట్టు ఆమెకు అనిపిస్తుంది. ఇంతకీ అసలు ఏం జరుగుతుంది.. దీని వెనుక ఉన్నది ఎవరు.. వాటికి కారణాలు ఏంటి తెలియాలంటే ది ఐ చూడాల్సిందే. ది ఐ సినిమాలో మార్క్ రౌలే శృతికి జోడీగా నటిస్తున్నాడు. ఈ సైకలాజికల్ థ్రిల్లర్ ట్రైలర్ మాత్రం ఇంప్రెసివ్ గా ఉంది. ముందుగా శృతి హాసన్ లుక్ అప్పియరెన్స్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. శృతి హాసన్ ఈమధ్య సౌత్ సినిమాలు తగ్గించింది. ఐతే హాలీవుడ్ సినిమాకు అమ్మడికి మంచి పేరు వచ్చేలా ఉంది. ది ఐ సినిమాను డాఫ్నె షోమాన్ డైరెక్ట్ చేయగా ఎమిలీ కార్ల్ టన్ ఈ సినిమా కథ అందించారు. ఇలాంటి సైకలాజికల్ థ్రిల్లర్ సినిమాలు ముఖ్యంగా హాలీవుడ్ లో ఎన్నొచ్చినా వేటికవే ప్రత్యేకంగా ఉంటాయి. ఐతే శృతి హాసన్ ఈ సినిమాలో నటించడం ప్రత్యేకంగా ఉంది. మరి శృతి హాసన్ హాలీవుడ్ ఎంట్రీ ఎలాంటి రిజల్ట్ అందిస్తుంది అన్నది చూడాలి. ప్రతి హీరోయిన్ ఫైనల్ గా హాలీవుడ్ సినిమాలో నటించాలన్న డ్రీం ఉంటుంది.

బహుశా శృటి హాసన్ కి ది ఐ తో ఆ కల నెరవేరిందని చెప్పొచ్చు. సినిమా సైకలాజికల్ థ్రిల్లరే అయినా శృతి హాసన్ ఫ్యాన్స్ కోరుకునే బోల్డ్ అంశాలు కూడా ఉన్నట్టు తెలుస్తుంది. త్వరలో రిలీజ్ కాబోతున్న ది ఐ సినిమా శృతి హాసన్ కి హాలీవుడ్ లో సూపర్ హిట్ తో వెల్కం చెబుతుందా లేదా అన్నది చూడాలి. ఐతే శృతి మాత్రం ఈ సినిమాకు ది బెస్ట్ ఎఫర్ట్ పెట్టినట్టు అనిపిస్తుంది. మరి రిజల్ట్ ఆమెకు సంతృప్తికరంగా ఉంటుందా లేదా అన్నది చూడాలి.



# సన్నని నడుముతో హై వోల్టేజ్



టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటున్న ఐశ్వర్య మీనన్ మరోసారి స్టన్నింగ్ లుక్స్‌తో మెరిసింది. తాజాగా ఆమె పర్పుల్ కలర్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో ఫోటోషూట్ చేయగా, ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. స్టన్నింగ్ స్టైలింగ్, పెర్ఫెక్ట్ ఫిట్‌నెస్‌తో ఆమె అందాలను మరింత హైలైట్ చేస్తూ లైమ్‌లైట్‌లోకి వచ్చేసింది. అభిమానులు ఆమె లేటెస్ట్ లుక్‌ను చూసి ఫిదా అవుతున్నారు. పర్పుల్ కలర్ స్లీవ్‌లెస్ టాప్, హై-వైస్టెడ్ ట్రౌజర్స్‌లో ఐశ్వర్య సింపుల్‌గా ఉండేలా స్టైలింగ్ చేసినా, అది ఓ గ్లామరస్ టచ్‌ను తెచ్చింది. ఆమె మేకప్, సన్‌లైట్‌లో మెరుస్తున్న అందం మరింత ఆకర్షణగా మారాయి. కెమెరా ముందు వయ్యారంగా పోజులిస్తూ తన గ్లామర్ యాంగిల్స్‌ను ఎలివేట్ చేయడం, ఆమె ఫొటోషూట్‌లో ప్రత్యేకత. ఇటీవల ఐశ్వర్య మీనన్ తెలుగు, తమిళ, మలయాళ పరిశ్రమల్లో వరుసగా అవకాశాలు అందుకుంటోంది. 'స్పై' చిత్రంలో నిఖిల్ సిద్ధార్థ్‌తో కలిసి నటించిన ఆమెకు నటిగా మంచి గుర్తింపు దక్కింది. కానీ ఆ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో సక్సెస్ కాలేకపోయింది.. ప్రస్తుతం మలయాళంలో 'బజూక' అనే సినిమాతో బిజీగా ఉండగా, తెలుగులో మరో ప్రాజెక్ట్ కోసం చర్చలు జరుగుతున్నట్లు టాక్. ఈ ఫోటోలు చూసిన అభిమానులు, నెటిజన్లు ఆమె అందాన్ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. స్టన్నింగ్ గ్లామర్..అంటూ కామెంట్స్ పెడుతుంటే, మరికొందరు ఆమెకు తెలుగులో మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నారు. స్టైలిష్ అండ్ బోల్డ్ లుక్స్‌తో హాట్ టాపిక్ అవుతున్న ఐశ్వర్య, టాలీవుడ్‌లో మరో ఛాన్స్ దక్కించుకుంటుందేమో చూడాలి.



# రుక్మిణిని ఆపడం కష్టమేనా..!

కన్నడ భామలకు తెలుగులో సూపర్ ఫాలోయింగ్ ఉంటుంది. ప్రస్తుతం నేషనల్ మొత్తం షేక్ చేస్తున్న రష్మిక మందన్న కూడా కన్నడ పరిశ్రమ నుంచి వచ్చి టాలీవుడ్ లో పాపులర్ అయ్యాకే పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ తెచ్చుకుంది. రష్మిక దారిలోనే మరికొంతమంది హీరోయిన్స్ టాలీవుడ్ బాట పడుతున్నారు. అందులో తన క్యూట్ లుక్స్ తో ఆల్రెడీ తెలుగు ఆడియన్స్ మనసులు కాజేసిన రుక్మిణి వసంత్ కూడా ఉంది. కన్నడలో సప్త సాగర దాచె ఎల్లో సినిమా చేసిన రుక్మిణి ఆ సినిమా తెలుగు వెర్షన్ సప్త సాగరాలు దాటితో మెస్మరైజ్ చేసింది. ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాకపోయినా రుక్మిణికి మాత్రం మంచి పాపులారిటీ వచ్చింది. ఐతే అమ్మడి టాలీవుడ్ ఎంట్రీ గ్రాండ్ గా ప్లాన్ చేస్తుండగా సైలెంట్ గా నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది. ఐతే అది ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఇక లేటెస్ట్ గా అమ్మడు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాలో ఛాన్స్ అందుకుందని టాక్. ఎన్టీఆర్ నీల్ సినిమాకు రుక్మిణి దాదాపు కన్ ఫర్మ్ అన్నట్టే లెక్క. ఐతే అమ్మడు ఆ సినిమా చేస్తే మాత్రం తప్పకుండా నెక్స్ట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనేలా ఉంటుందని చెప్పొచ్చు. రుక్మిణి కూడా టాలీవుడ్ టాప్ చెయిర్ మీదే కన్నేసినట్టు తెలుస్తుంది. తారక్ తో ఛాన్స్ అది కూడా ప్రశాంత్ నీల్ సినిమా కాబట్టి సినిమా ఎలా లేదన్నా అదరగొట్టేస్తుందని చెప్పొచ్చు. ఐతే ఈ సినిమా ఓకే అవ్వడమే ఆలస్యం రుక్మిణి కోసం తెలుగు దర్శక నిర్మాతలు క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది. ఎన్టీఆర్ సినిమా పూర్తయ్యే దాకా వేరే సినిమా చేసే ఛాన్స్ లేదు. అందుకే రుక్మిణి మరో సినిమా సైన్ చేయలేదని తెలుస్తుంది. ఐతే తారక్ సినిమా పూర్తై రిలీజ్ అయితే మాత్రం రుక్మిణిని ఆపడం ఎవరి వల్లా కాదనిపించేలా క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు. ఆల్రెడీ యూత్ అంతా అమ్మడి మాయలో పడిపోగా ఎన్టీఆర్ సినిమాతో టాప్ రేంజ్ కి వెళ్లబోతుంది. సో టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చినట్టే అని సౌడ్ చేయాల్సిందే అని చెప్పొచ్చు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.